మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూ.చ తప్పక పాటించాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తు.చ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికార జి. రవినాయక్ కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్, ప్రవర్తన నియమావళి, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. మహబూబ్‌నగర్,రంగారెడ్డి,హైదరాబాద్ ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికలకు ఈనెల 16న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, ఆరోజు నుండి ఫిబ్రవరి 23 వరకు నామనేషన్ల స్వీకరణ ఉంటుందని, 24న నామినేషన్ల పరిశీలన, 27న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మార్చి 13వ తేదీన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని, ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం4 గం.ల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 16న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆయన వెల్లడించారు. ఎన్నకల సంఘం ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందిగా ఆయన కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని, ఎన్నకల కోడ్ అమలులోకి వచ్చినందున వెంటనే వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన జెండాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు అన్ని తీసివేయాలని తహసిల్దార్లు, ఎంపిడిఓలకు తగు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రవర్తన నియమావళిలో ఉండే అన్ని అంశాలను నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, 3567 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.మహబూబ్‌నగర్ అర్బన్‌లో ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో ఎక్కువ మంది ఓటర్లు ఉన్న దృష్ట్యా మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసే విషయమై ఎన్నికల సంఘానికి నివేదించినట్లు రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించారు. సమావేశానికి హాజరైన నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబా మాట్లాడుతూ కోడ్ అమలులోకి వచ్చినందున తక్షణమే పట్టణంలో అన్ని ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులు తీసివేయాలని కోరారు. అదేవిధంగా పోలింగ్ రోజున మార్పులు చేర్పులతో కూడిన ఓటరు జాబితాను ఇవ్వాలని కోరారు.మహబూబ్‌నగర్ ఆర్డీఓ అనిల్‌కుమార్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్ పార్థసారథి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ అచల ప్రసన్న, జాఫర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ జిల్లా ఛైర్మన్ ఎం. సాయబాబా, వై.విజయకుమార్‌రెడ్డి, టిఆర్ఎస్ నుండి సత్యంయాదవ్, రాములు యాదవ్, సిపిఎం నుండి జి.నరసింహులు, జి.రాజ్‌కుమార్, సిపిఐ నుండి బిఆర్ విల్సన్, బిజెపి నుండి మహేష్‌కుమార్, ఎంఐఎం నుండి మహ్మద్ అబ్దుల్ హాది, సయ్యద్ సదాతుల్లా, వైఎస్ఆర్ సిపి నుండి బిడి శామ్యుల్, బీఎస్పీ నుండి లక్ష్మయ్య తదితరులు సమావేశానికి హాజరయ్యారు.


అఖిలపక్ష సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సహకరించండి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ జారీ అయ్యిందని, ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) వర్తిస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సహకరించాలని జిల్లాలోని అన్ని రాజకీయ పక్షాలకు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 సంవత్సరాల పాటు ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్నన ఉపాధ్యాయులు మాత్రమే ఎమ్మెల్సీ ఓటుకు అర్హులని ఆయన సూచించారు. అర్హులైన వారు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్‌లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, వ్యవసాయ విశ్వ విద్యాలయ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లు ఓటు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. 1853 మంది ఉపాధ్యాయ ఓటర్లు జిల్లాలో ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 16న నోటిఫికేషన్, 23వ తేదీన నామినేషన్ల ప్రక్రియ, 24న స్క్రూట్నీ, 27న నామినేషన్ల ఉపసంహరణ, మార్చి 13న ఎన్నికలు నిర్వహిస్తారని, ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మార్చి 16న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మార్చి 21వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, ఆర్డీఓ నాగలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ భాస్కర్, ఎన్నికల సెక్షన్ ఇన్‌చార్జి కరుణాకర్, మంజుల, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు అహ్మద్ పాష, మడుపు మోహన్, రాజిరెడ్డి, పృధ్వీ, తిరుపతిరెడ్డి, కిష్టయ్య, ప్రదీప్, బాలకృష్ణ, సుధాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, హుస్సేన్ తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# జిల్లా స్థాయిలో నోడల్ అధికారుల నియామకం పూర్తి చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.ఎస్.లోకేష్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా జిల్లా స్థాయిలో నోడల్ అధికారుల నియామకం పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమీషనర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.ఎస్.లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాల కలెక్టర్లతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై గూగుల్ మీట్ ద్వారా మాట్లాడారు. తుది పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామాగ్రి, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సంబందించిన ఏర్పాట్లపై చర్చించారు. అలాగే నోడల్ అధికారుల నియామకం పై మాట్లాడుతూ బ్యాలెట్ పేపర్, కోవిడ్ నిబంధనలు పాటించడం, వెబ్ కాస్టింగ్, ఎన్నికల సిబ్బంది శిక్షణ ఎంసీసీ. లా అండ్ ఆర్డర్, మీడియా, పోస్టల్ బ్యాలెట్ ట్రాన్స్‌పోర్ట్ నోడల్ అధికారుల నియామకాన్ని తక్షణమే చేపట్టాలని ప్రతి రోజు ఎంసీసీపై నివేదికలు పంపాలని ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నీ వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ గూగుల్ మీట్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరయ్యారు.


గూగుల్ మీట్ సమావేశానికి హాజరైన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## దివంగత చిన్నారెడ్డి సేవలు ఎంతో విలువైనవి

- రెడ్డిసేవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నారెడ్డి సంస్మరణ సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్


చిన్నారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** సామాజిక కార్యక్రమాల ద్వారా ఎందరికో సేవ చేసిన దివంగత చిన్నారెడ్డి ఎంతో స్ఫూర్తివంతంగా నిలిచారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రెడ్డిసేవా సమితి ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు వేపూరి చిన్నారెడ్డి దశదినకర్మ సందర్భంగా మహబూబ్‌నగర్ బండమీదిపల్లిలోని రాజా బహదూర్‌రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. దివంగత చిన్నారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రెడ్డి హాస్టల్ ద్వారా కేవలం రెడ్డి సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా ఎందరో పేద విద్యార్థులు విద్యనభ్యసించేందుకు చిన్నారెడ్డి చేసిన కృషి ఎంతో గొప్పదని మంత్రి పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా పేదలందరిక సేవ చేయడం గొప్ప విషయమని ఆయన తెలిపారు. చిన్నారెడ్డి భౌతికంగా మనముందు లేకున్నా ఆయన సేవలు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. దివంగత చిన్నారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనను స్మరించుకుంటామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రెడ్డి హాస్టల్ దారిలో అసంపూర్తిగాఉన్నరోడ్డును పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఎంపి మన్నెశ్రీని వాస్‌రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు,వైస్ ఛైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి,బిఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బి.అపర్ణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బి.అపర్ణ నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ సెంటర్లకు కేజీబీవీని మరియు ట్రైబల్ గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలుగానే మౌళిక వసతుల గురించి కనుకున్నారు. అమ్రాబాద్, పదర మండలాల్లోని ఊంగరోలిన్‌పల్లి, రాయలగండి, మున్ననూర్ గ్రామాలను సందర్శించారు. అదే విధంగా అందరు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు, బాలల సంక్షేమ సమితికి, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్, చైల్డ్ లైన్, పోషన్ అభియాన్ సచ టీంలతో ముఖాముచ సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో అపర్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంత విద్యార్థులకు బాలలకు సంబంధించిన మౌళిక వసతులు ఆరోగ్య మరియు న్యూట్రి షన్ అందరికి అందే విధంగా జిల్లా సిబ్బంది చొరవ తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని పిల్లలకు ఇంకేమైన సమస్యలు ఉంటే రాష్ట్ర బాలల కమిషన్‌కు తెలియజేయాలన్నారు. కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి వెంకట్ లక్ష్మి, చైర్ పర్సన్ లక్ష్మణ్ రావు, బాలల పరిరక్షణ సభ్యులు నిరంజన్, సునిత, ఐసీడీఎస్ సిబ్బంది, పోషణ్ అభియాన్ సిబ్బంది, మెడికల్ అధికారి, ఐటీడీఏ సిబ్బంది, సీడీపీఓ తదితరులు ఉన్నారు.

## భూసేకరణ సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలి: అదనపు కలెక్టర్

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జిల్లాలో భూసేకరణకు సంబంధించిన కోర్టు కేసులు, ఇతర సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలసి జిల్లాలోని ఇప్పటి వరకు భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులు, కోర్టు కేసులు ఏ దశలో ఉన్నాయి వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఎజిపితో తరచుగా మాట్లాడటం, అవార్డు విషయంలో ఫైనాన్స్‌లో పెండింగ్ ఏమయినా ఉంటే త్వరగా పరిష్కరించే విధంగా చూడాలన్నారు. జాతీయ రహదారి, ఇరిగేషన్‌కు సంబంధించిన భూసేకరణకు సంబంధించి కోర్టులో పెండింగ్ ఉన్నందున త్వరగా భూసేకరణ చేయలేకపోతున్నామని తెలపారు. కోర్టు కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రిటైర్డ్ తహసిల్దార్ మల్లికార్జున ఆర్డీఓను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మత్తల్, ఆర్డీఓ రాంచందర్‌నాయక్, రిటైర్డ్ తహసిల్దార్ మల్లికార్జున్, డిప్యూటి తహసిల్దార్ రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులను పూర్తి చేయాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఉపాధ్యాయుడిగా మారి బోర్డుపై గణితం చెప్పిన కలెక్టర్
- ఎంపిపిఎస్ సర్జఖాన్‌పేట పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రహం
- పాఠశాలలో రికార్డుల పరిశీలన
- ఐదు మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 14ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం ఉదయం కోస్గి మండలంలోని గుడుమాల్, మిర్జపూర్, కోస్గి, సర్జకాన్‌పేట, నాచారం, ముశ్రిఫా గ్రామాలలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులను పర్యవేక్షించారు. పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎంసి సభ్యులు, సర్పంచ్‌లను ఆదేశించారు. జిల్లాలో మన ఊరు మనబడి కింద కోస్గి మండలంలో 21 పాఠశాలలను మొదటి విడతలో ఎంపిక చేసుకోవడం జరిగిందని, ఎంపిక చేసిన వాటిన సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేయాల్సిన పనులలో జాప్యం లేకుండా విద్యుత్, ఫ్లోరింగ్, మరుగుదొడ్లు, పెయింటింగ్, పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులను పక్షం రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రాథమిక పరషత్ పాఠశాల సర్జఖానపేటను సందర్శించి అక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్జాఖాన్‌పేట్ విద్యార్థులకు కలెక్టర్ బోర్డుపై గణితం లెక్కలు వేసి వారి సామర్థ్యాలు తెలుసుకున్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి చేరుకోవాలని విద్యార్థుల పట్ల శ్రద్ధను పెంచాలన్నారు. క్లాస్‌రూంలలో బోధించే సమయంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సహాయంతో బోధంచాలన, అక్కడున్న ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎంపిపెస్ ముశ్రిఫాలో మన ఊరు మనబడి పనులు నత్తనడకన సాగుతుండడంతో అక్కడ ఉన్న సర్పంచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో పనులు పూర్తి స్థాయిలో చేయాలని ఆదేశించారు. చెన్నారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్న తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్‌తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షించడానికి పడుతున్న సమయాన్ని ఎంతమందికి రీడింగ్ గ్లాసులు ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు గ్రామంలో 68 రీడింగ్ గ్లాసులు ఇవ్వడం జరిగిందని కలెక్టర్‌కు తెలిపారు. దూరపు అద్దాలను వారి ఇంటికి చేరే విధంగా వారి వివరాలను నమోదు చేసుకున్నామని తెలిపారు. కోస్గి మున్సిపాలిటీలో 11వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి అలాగే ఎన్ఆర్ఈజిఎస్ పనులను పరిశీలించి కూలీలకు సమయానికి డబ్బులు అందేవిధంగా చూడాలన్నారు. కూలీల సంఖ్య పెంచి పనులు త్వరగా పూర్తయ్యేటట్లు చూడాలన్నారు. కోస్గి మున్సిపాలిటీలో ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని తనిఖీ చేసి కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రిని తిరిగి పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో ఫ్లోరింగ్ పనులు పూర్తిచేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, ఆర్అండ్‌బి డిఈ రాము, మున్సిపల్ కమిషనర్ ఎంపిడిఓ వెంకటయ్య, ఏఈలు, గ్రామ కార్యదర్శిలు పాల్గొన్నారు.


విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్


కంటివెలుగు శిబిరాన్ని, మన ఊరు మనబడి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

# రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఏమైంది..

- కెసిఆర్ పచ్చి అబద్ధాల కోరు దమ్ముంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి చర్చకు రా
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** అసెంబ్లీ సమావేశాల్లో రుణమాఫీ నిరుద్యోగ భృతి డబుల్ బెడ్‌రూం ఇండ్లపై ఎందుకు చర్చించలేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ప్రభుత్వం ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం గొండ్యాల గ్రామంలో మంగళవారం ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో పచ్చి అబద్దాల ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. మొదటగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సైతం నెరవర్చని ముఖ్యమంత్రి మళ్లీ ప్రజలను మోసం చేసేందుకే టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లపైన కానీ, రైతు రుణమాఫీపైన, నిరుద్యోగ భృతిపైన, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విషయంపై చర్చించకుండా కేవలం కెసిఆర్ భజన మండలి ముఖ్యమంత్రిని, ముఖ్యమంత్రి కుటుంబాన్ని పొగడడం కోసమే అసెంబ్లీ సమావేశాలు పెట్టినట్లుగా ఉందన్నారు. 2014లో గెలిపిస్తే ఐదేళ్లు సరిపోలేదు. తెలంగాణ పసికందు అప్పుడే పుట్టినబిడ్డ లాంటిది. తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలంటే మరొక్కసారి టిఆర్ఎస్‌ను గెలిపించాలని తెలంగాణ ప్రజల వద్దకు వచ్చి ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కేవలం తనకు కమిషన్ వచ్చే కాంట్రాక్టు పనులను అంచనాలు పెంచి తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకున్నారని విమర్శించారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును కుర్చీసుకుని కూర్చుని మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పిన కెసిఆర్ 8 ఏళ్లు గడిచినా పూర్తి చేయకుండా ప్రాజెక్టు అంచనాను పెంచి టిఆర్ఎస్ నాయకులు, కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయని విమర్శించారు. జిల్లా ప్రజలు, రైతులు బాగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ ఒక్క కార్పోరేషన్ నిధులను పేద ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయలేదన్నారు. బిసి కార్పోరేషన్ రుణాలు లేవు,ఎస్సీ కార్పోరేషన్ రుణాలు లేవు, ఎస్టీ కార్పోరేషన్ నిధులు లేవు, మైనార్టీ కార్పోరేషన్ రుణాలు బందు చేశారన్నారు. వృద్ధాప్య, వికలాంగుల,వితంతు పెన్షన్లు ఏ ప్రభుత్వం వచ్చినా ఇస్తుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రూ. 50 పెన్షన్ ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 200ల పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రూ. 2000లకు పెంచడం మాత్రమే జరిగిందన్నారు. 9 ఏళ్లకాలం గడుస్తున్న ఒక్క పేదోడికి రేషన్‌కార్డు ఇవ్వలేదని ఆమె విమర్శించారు. రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే సంక్షేమంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఆమె గుర్తు చేశారు. నరేంద్రమోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఐదుసార్లు బిజెపి ప్రభుత్వం వరుసగా గెలవడం జరుగుతుందన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లోనూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు లేవన్నారు. కానీ నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. దేశంపట్ల దేశ ప్రజల పట్ల భారతీయ జనతా పార్టీ చేస్తున్న కృషి వల్లే మళ్లీ మళ్లీ ఆ రాష్ట్రాల్లో బిజెపి గెలుస్తుందని ఆమె అన్నారు. రానున్న ఎన్నికల్లో మీకోసం పనిచేసే భారతీయ జనతా పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, మాజీ మంత్రి పి. చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, క్రిస్టియా నాయక్, పాండురంగారెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు జయశ్రీ, బుచ్చిరెడ్డి, వెంకటయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

## పోటీ పరీక్షలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి

- సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్‌గౌడ్

**పెద్దమందడి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** పోటీ పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాన్ని నింపుతాయని సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఐఐటీ టాలెంట్ టెస్టు కరపత్రాన్ని పట్టణంలోని రేడియంట్ హై స్కూల్‌లో శంకర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశ్రాంత గణిత ఉపాధ్యాయులైన డి.రాములు యాదవ్ గత 6సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సహించే దిశలో పోటీ పరీక్షలు నిర్వహిస్తూ నగదు బహుమతులు అందజేస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా 6నుండి10వ తరగతి విద్యార్థులకు గణిత, భౌతిక రసాయన శాస్త్రాలపై జిల్లా స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహిస్తూ రూ.30వేల బహుమతులు ప్రకటించడం అభినందనీయమని అన్నారు. ఈ నెల 26న ఆదివారం వనపర్తి పట్టణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శంకర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, కందూరు నారాయణ రెడ్డి, డి.రాములు యాదవ్, బైరోజు చంద్రశేఖర్, బండారు శ్రీనివాసులు, గుడిసె శివలింగం, డా. శ్యామ్‌సుందర్, పి.సుజాత, రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సాహితి కళావేదిక బృందం

## సరైన ఆర్థిక వ్యవహారాలు మోసపోకుండా కాపాడుతాయి : అదనపు కలెక్టర్



**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** సరైన ఆర్థిక వ్యవహారాలే మిమ్ములను మోసపోకుండా కాపాడుతుందని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం లీడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట మిని స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జరిగిన అవగాహన ర్యాలీని అదనపు కలెక్టర్ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 13 నుంచి 17 వరకు ఆర్థిక అక్షరాస్యత క్యాంపులు నిర్వహించి సైబర్ నేరాలు, యాప్‌ల ద్వారా రుణాల జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మంచి ఆర్థిక అలవాటు మమ్మల్ని కాపాడుతుందన్నారు. డిజిటల్ లావాదేవీలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలు ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు, డిజిటల్ లావాదేవీలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఓటిపి, సివివి నంబర్లు, బ్యాంక్ ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోరాదన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాంచందర్, ఎల్డిఎం విజయ్‌కుమార్, జడ్పీ సీఈఓ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ సుజాత, బ్యాంకుల మేనేజర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరిలో చీడపీడలు, తెగుళ్లుపై రైతులకు అవగాహన

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** వరిలో ప్రస్తుతం ఆశిస్తున్న చీడపీడలు, తెగుళ్ల నివారణపై మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ మండల పరిధిలోని మాదానపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీడపీడలపై ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు రైతుల ఖాతాలో జమ కావాలంటే తప్పనిసరిగా బ్యాంకు ఖాతాకు ఆధార్‌కార్డు అనుసంధానం చేయాలని సూచించారు. ఆధార్ కార్డు అనుసంధానం లేకుంటే జమ కావని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇషరత్ సుల్తానా పాల్గొన్నారు.

## నేడు శివస్వాముల ఇరుముడి, అన్నదాన కార్యక్రమం

**లింగాల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో బుధవారం శివస్వాముల ఇరుముడి, మహాపడిపూజ కార్యక్రమం ఉంటుందని గురుస్వామి వెంకటస్వామి తెలిపారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చన, అభిషేకం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ ఆధ్వరనయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం స్వాములు ఇరుముడి తలపై ఎత్తుకుని శ్రీశైలం బయలుదేరుతున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ప్రతి కార్యకర్తకు అండగా బిఆర్ఎస్ పార్టీ
## రూ. 2 లక్షల భీమా చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల టౌన్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** గద్వాల టౌన్‌లోని సుంకులమ్మ మెట్టుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ద్యాగ మాసమ్మ రోడ్డు ప్రమాదంలో మరణించారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వంలో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి 2 లక్షల ప్రమాద భీమా కింద 2 లక్షల రూపాయల చెక్కును వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా భర్త ద్యాగ శ్రీనుకు రెండు లక్షల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ పేద ప్రజలకు అండగా నిలిచారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతు బంధు, రైతుభీమా, 24 గంటల కరెంటు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్, మిషన్ భగీరథ, అలాగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కూడా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లపునపడు అండగా ఉంటుందని తెలిపారు. సీఎం కెసిఆర్‌కు గద్వాల ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, వైస్ ఛైర్మన్ బాబర్,గద్వాల టౌన్‌పార్టీ అధ్యక్షుడు గోవిందు, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ నర్సింహులు, గద్వాల టౌన్ పార్టీ నాయకులు కోటేష్, నాగులు యాదవ్, రామకృష్ణశెట్టి, షకుర్, కురుమన్న,సీతారాములు,శివశంకర్,శ్రీను,నవీన్,నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదనానికై విరాళాలు

**కొత్తకోట,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** పట్టణంలోని అంబ భవాని ఆలయంలో శివస్వాముల నిత్య అన్నదానానికై పలువురు విరాళాలు అందజేశారు. మంగళవారం రాయినిపేట భాస్కర్ యాదవ్ రూ.5116, రామనంతపురం గ్రామానికి చెందిన గుగ్గిల్ల శ్రీనివాసులు రూ.5116 అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతలపల్లి బాబు రెడ్డి, నందు, శ్రీనుజీ, శాంతి రెడ్డి, నాగన్న, బాలు చారి తదితరులు పాల్గొన్నారు.

## శివస్వాములకు అల్పాహారం పంపిణీ

**తెల్కపల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాలలో భాగంగా సుదూర ప్రాంతాల నుండి శ్రీశైలం కాలినడకన వెళ్తున్న శివస్వాములకు మంగళవారం మండల కేంద్రంలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఫయాజుద్దిన్ తెలిపారు. ఎక్సైజ్ ఎస్సైలు జనార్ధన్, బాలవర్ధన్‌రెడ్డి, సిబ్బంది నాగార్జున, ముజఫర్, స్వప్న, రేఖ, మండల గౌడ సంఘం అధ్యక్షులు వేముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**మూసాపేట,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మూసపేట మండల పరిధిలోని తుంకిల్‌పూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ లక్ష్మణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిఓ సరోజ, మండల రైతు సంఘం అధ్యక్షుడు భాస్కర్ చంద్రగౌడ్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు గుపని కొండయ్య,నాగరాజు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ మేళ..

**పెబ్బేరు,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం హెల్త్ మేళాలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు వైద్యాధికారి డా.రాకేష్ రెడ్డి తెలిపారు. వ్యాయామం వల్ల జరిగే లాభాలను వైద్య అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డా.చంద్రశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఏఎన్ఎమ్ లు వెంకటమ్మ, శారద, ఫార్మాసిస్ట కుమారి, ఆశ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమర జవానులకు ఘన నివాళులు

**తెల్కపల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు మంగళవారం ఎంపిపి కొమ్ము మధు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో అమరవీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసిల్దార్ తబితరాణి, ఎంపిడిఓ చెన్నమ్మ, ఉప తహసిల్దార్, ఎంపిటిసి ఆర్. రమేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఢిల్లీ అధికార ప్రతినిధి మంద

**ఇటిక్యాల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండల పరిధలోని కొండేరు గ్రామానికి చెందిన పద్మమ్మ అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా జింకలపల్లి గ్రామంలో ఈశ్వర్‌రెడ్డి కుమారుడు రిసెప్షన్ కార్యక్రమానికి ఎర్రవల్లి గ్రామానికి చెందిన రాజకుమార్ ఏర్పాటు చేసిన జమ్ములమ్మ విందు కార్యక్రమానికి వారు హాజరయ్యారు. వీరివెంట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల ప్రభుత్వానికి పట్టం కట్టాలి

**● కాంగ్రెస్ పార్టీతోనే దళిత బడుగు, బలహీన వర్గాలకు న్యాయం: మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి**



మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

**తెల్కపల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన పేదల పార్టీని రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకువస్తేనే దళిత బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెల్కపల్లి మండల పరిధిలోని అనంత సాగర్ గ్రామంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా అక్కడికి చేరుకోవడంతో నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఒకరు కార్పోరేట్ శక్తులకు లాభం చేకూరుస్తూ ఉంటే కెసిఆర్ ప్రభుత్వం మాఫియాను ప్రోత్సహిస్తూ లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినయోగం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే పేదలకు భూములను పంపిణీ చేయడం జరిగిందని ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేయడం జరిగిందని గ్రామాలకు రోడ్లను వేయడం జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించవలసిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాడూరు జడ్పీటిసి సుమిత్ర బాలయ్య, సీనియర్ నాయకులు నారాయణగౌడ్, కోటయ్య, తిమ్మాజిపేట పాండు, కౌన్సిలర్ నిజాముద్దిన్‌తో పాటు మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్యగౌడ్, నాయకులు పర్వతాలుతో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జలశక్తి అభియాన్ పనుల్లో పెద్దమందడి మండలం భేష్

**● మండల అధికారులను అభినందించిన సెంట్రల్ టీం..**



జలశక్తి పనులను పరిశీలిస్తున్న సెంట్రల్ టీం బృందం

**పెద్దమందడి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా జలశక్తి అభియాన్ విభాగం ద్వారా పెద్దమందడి మండలంలో చేపట్టిన పనులు ఆదర్శనీయమని కేంద్ర భూగర్భ జల శాఖ శాస్త్రవేత్త ఎస్.ఎస్‌విటల్ అన్నారు. అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులందరిని అభినందించారు. జలశక్తి అభియాన్ సోమవారం, మంగళవారం మండలంలోని క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు. పెద్దమందడి గ్రామం పనులపై చేపట్టిన సాధికారతను చాటుతూ జాతీయ స్థాయి జిల్లా అవార్డులకు పోటీ పడిందని ఇందులో భాగంగానే ఈ సందర్భంగా వారు పెద్దమందడిలో నిర్మాణం చేపట్టిన ఊట కుంటలను, చెక్ డ్యాంలను, గల్లి కంట్రోలను, కందకాల నిర్మాణాలను చెరువులో ఒండ్రు మట్టి తరలింపు పనులను, పంట కాల్వల నిర్మాణం పనులతో పాటు ఇంకుడు గుంతలు, హరితహారం మొక్కల పెంపకం ను పరిశీలించారు. ఊట కుంట నిర్మాణం చేపట్టిన తరువాత భూగర్భ జలాలు బాగా వృద్ధి చెందాయని దాంతో గతంలో కంటే ప్రస్తుతం సాగు విస్తీర్ణం బాగా పెరిగిందని ఆర్టీఓ నరసింహులు వారికి తెలిపారు. పనులను పరిశీలించిన అధికారులు వారు రూపొందించిన నివేదికలను జాతీయ స్థాయిలో సమర్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలశక్తి అభియాన్ ఇంజనీర్ నయాన్ అహ్మద్, ఎంపీపీ మేఘారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రఘుపతి రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి, ఎంపీడీఓ అఫ్జల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ ఎమ్మెల్యేకు ఘన సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వాల్మీకి బోయ నాయకులు

**అలంపూర్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహంకు అలంపూర్ వాల్మీకి బోయ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత నియోజకవర్గానికి విచ్చేసిన అలంపూర్ ఎమ్మెల్యే డా.విఎం అబ్రహాం అలంపూర్ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అలంపూర్ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడినందుకు సీఎం కెసిఆర్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసినందుకు ఈ సందర్భంగా అలంపూర్ తాలూకా ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటి వాల్మీకి బోయలు సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక ఆత్మీయ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఏకగ్రీవ తీర్మాణం చేస్తూ కేంద్రానికి మరోసారి పంపనున్నట్లు కెసిఆర్ వెల్లడించారు. అయితే గతంలో కూడా అసెంబ్లీలో తీర్మాణం చేసి పంపితే కేంద్ర ప్రభుత్వానికి పంపితే పట్టించుకోలేదని అయినా మరోసారి వాల్మీకి బోయలను, మరికొన్ని కులాలను ఎస్టీ జాబితాలో చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దశాబ్దాల కాలంగా వాల్మీకి బోయలు చేస్తున్న పోరాట కల నెరవేరింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. అన్ని రంగాలు వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేస్తున్న కృషి ఫలించింది. ఈ సందర్భంగా జిల్లాలోని వాల్మీకి సోదరులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రలో జిఎంఆర్



గడప గడపకు ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**మూసాపేట,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మూసపేట మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం గడప గడపకు కాంగ్రెస్, హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పేద, సామాన్య ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గడప గడపకు కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడోయాత్ర కార్యక్రమం చేపట్టామని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని తెలిపారు. అలాగే 500లకే సిలిండర్ అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద, సామాన్య ప్రజలందరికి ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5 లక్షల రూపాయల సాయం అందిస్తుందని హాత్ సే హాత్ జోడోయాత్రలో గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ కీలక హామీలను ప్రజలకు వివరించిన జిఎంఆర్, కొండా ప్రశాంత్‌రెడ్డి, ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను, రాహుల్‌గాంధి సందేశాన్ని గడప గడపకు చేరవేసే ఉద్దేశంతో తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మొదట కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, అనంతరం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రజల కష్ట, సుఖాలను తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో పర్యటించడం జరిగిందని జిఎంఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ధరలు పెంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమకు నరకం చూపుతున్నాయని తమ బాధను వెళ్లగక్కారు. ముఖ్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు, సిలిండర్ ధరలు పెంచి బిజెపి నిరుపేదల ఉసురు పోసుకుంటుందని తమ బాధను వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని, లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో బిజెపి నిత్యావసర సరుకులు, సిలిండర్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజల్ని కోరారు.వచ్చే సంవత్సరం జనవరి 1 తారీఖు నాటికి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని, రైతులకు సరైన గిట్టుబాటు ధర,పేద, సామాన్య ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు.

## డబుల్ కేటాయింపులో నిబంధనలు సడలించాలి

**● తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణతో టిఎంజెఫ్ నేతల భేటీ**



అల్లం నారాయణకు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టు ఫోరం సభ్యులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ప్రభుత్వం జర్నలిస్టులకు హామీ ఇచ్చిన ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం మంజూరు విషయంలో మాదిగ జర్నలిస్టులకు నిబంధనలు సడలించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణను కలసి వినత పత్రం అందజేశారు. ప్రతి ఒక్క మాదిగ జర్నలిస్టుకు ఇంటి స్థలం, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో మీడియా అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చేందుకు ఇటీవల ప్రకటించిన ప్రకటనను తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం స్వాగతిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి నిబంధనల సడలింపు విషయం తీసుకెళ్లాలని అల్లం నారాయణను కోరగా తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అంతకుముందు శాలువా, పుష్పగుచ్ఛంతో అల్లం నారాయణను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాల్వాయి బాలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటేపాగ హుస్సేన్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి అంకగళ్ల కర్ణాకర్, నాయకులు కంబాలపల్లి రాములు, పుల్లగళ్ల శ్రీధర్, తూర్పు శీనయ్య, వల్లంపుల నరసింహ, ఉపేందర్‌లు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలుపుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని 30వ వార్డుకు చెందిన జర్నలిస్టు శివ కుమార్ సోదరుడు రవి కుమార్ అకస్మాత్తుగా మంగళవారం కుప్పకూలీ మృతి చెందడంతో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతునికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎలక్ట్రానిక్ మీడియా శివకుమార్‌తో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సంతు సేవా లాల్ జయంతి ఉత్సవాలకు ఎంపీపీ మేఘారెడ్డి రూ.50వేల ఆర్థిక సాయం

**● కృతజ్ఞతలు తెలిపిన ముందరి తండా బంజారా యువకులు**



సంతు సేవా లాల్ జయంతి సందర్భంగా రూ.50వేల ఆర్థిక సాయం చేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంతు సేవా లాల్ జయంతి ని మండల పరిధిలోని ముందరి తాండాలో ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ మేఘారెడ్డి బంజారా యువతకు పిలుపునిచ్చారు. బుధవారం తాండాలో నిర్వహించే సంతు సేవా లాల్ జయంతి వేడుకల కోసం ఎంపీపీ మేఘారెడ్డి రూ.50వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు ఎంపీపీ మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమం ఏదైనా తన వంతుగా ఆర్థిక సహాయం చేసి మండల పేదప్రజలకు అండగా నిలుస్తున్న మేఘారెడ్డికి పెద్దమందడి మండల వాసులు రుణపడి ఉంటారని సర్పంచ్ జయంతి శంకర్ నాయక్ తెలిపారు.

## ఉమామహేశ్వరంలో ఎంపీపీ మేఘారెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

**● శ్రీశైలానికి కాలినడకన వెళ్లే భక్తులకు అన్నదాన కేంద్రం ఏర్పాటు**



శివ స్వాముల కోసం ప్రసాదాన్ని తీసుకెళ్తున్న ఎంపీపీ మేగారెడ్డి దంపతులు

**పెద్దమందడి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల ఎంపీపీ తూడి మేఘారెడ్డి, మంగంపల్లి సర్పంచ్ తూడి శారద దంపతులు అచ్చంపేట సమీపంలోని ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 18 సంవత్సరాల నుండి ఎంపీపీ మేఘారెడ్డి ఉమా మహేశ్వరం దేవాలయం దగ్గర ప్రత్యేక అన్నదాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 18న శివరాత్రి సందర్భంగా శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లే శివ మాల ధరించినభక్తులకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. మేఘారెడ్డి దంపదులకుఆలయ అర్చకులు ఈఓ ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వాములకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల మాడల్ కోడ్‌ను పకడ్బందీగా చేపట్టాలి

**గద్వాల టౌన్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** గద్వాల మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ టీచర్స్ కన్సిట్యూన్సీ ఎన్నికల మాడల్ కోడను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశము హాలులో రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో 11 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని, పోలింగ్ స్టేషన్ల వారిగా మీకేమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలని అన్నారు. ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ గద్వాల వెంకటేష్, సిసెక్షన్ సూపరింటెండెంట్ వరలక్ష్మి, బిఆర్ఎస్ మహబూబ్, వైఎస్ఆర్‌టిపి అతికుల్‌రహమాన్,ఐఎన్‌సిఅలెగ్జాండర్, బిఎస్పీ మహేందర్‌కుమార్,సిపిఐవెంకటస్వామి, సిపిఎం ఆంజనేయులు పాల్గొన్నారు.




అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

# దేవరకద్ర నియోజకవర్గంలో కొనసాగుతున్న కాంగ్రెస్ జోడోయాత్ర



యాత్రలో కొండ ప్రశాంత్‌రెడ్డికి బొట్టుపెడుతున్న మహిళ

**దేవరకద్ర,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ఏఐసిసి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం కార్యక్రమం దేవరకద్ర నియోజకవర్గంలో గత నాల్గు రోజులుగా ముమ్మరంగా కొనసాగుతుంది. డిసీసీ అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి అద్వర్యంలో ఈ యాత్ర ప్రారంభమైంది. టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండప్రశాంత్‌రెడ్డితో పాటు నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు,కార్యకర్తలు ఈ యాత్రలో భాగస్వామ్యం అవుతున్నారు. ఆ యాత్ర ఇదివరకే దేవరకద్ర నియోజకవర్గంలోని మూసాపేట,అడ్డాకుల మండలాలలో కొనసాతుంది.ఈ సందర్బంగా పార్టీనాయకలు ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో తిరిగి ప్రజలను కలుసుకొంటున్నారు. పార్టీ జెండాలను ఆవిష్కరిస్తున్నారు.ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమా వేశాలలో నాయకులు పాల్గొని ప్రసంగిస్తూ వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే పనులను ప్రకటిస్తున్నారు. పార్టీ హామీలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రధానంగాధరణి,గ్యాస్ సిలిండర్, పెట్రోల్,డిజిల్‌పోడు భూముల క్రమబద్ధీకరణ,రుణమాఫీ విషయాలను ప్రస్తావిస్తు న్నారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగితెలుసుకొంటున్నారు. పార్టీ కీలక హామీలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ నెల 16 నుండి దేవర కద్ర మండలంలో హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించాలని పార్టీ నిర్ణయించింది.

**ప్రజల స్పందన చాలా బాగుంది: డిసీసీ అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి**

కాంగ్రేస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు ప్రజలనుండి స్పందన చాలాబాగుంది. ఈ యాత్రలో ప్రజలు తమ సమస్యలను కాంగ్రేస్ పార్టీ దృష్ఠికి తీసుకవస్తున్నారు. ప్రతి గ్రామంలో చాలా సమస్యలున్నాయి.ఆసమస్యలన్ని తెలుసుకొంటున్నాం.పేద,సామాన్య ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రేస్ పార్టీ. కాంగ్రేస్ గెలిస్తే చేసే పనులను యాత్రలో ప్రజలకు ప్రకటిస్తున్నాము. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి తెలంగాణలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్న ధీమా మాకుంది.

**యాత్రకు ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నారు: టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి**

ఏఐసిసి ఆదేశానుసారం కాంగ్రేస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు ప్రజలు హారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారు. ప్రతి గ్రామంలో నీరాజనాలు పలుకుతున్నారు. యాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. గడప గడపకు తిరిగి ప్రజలను యాత్రలో కలుసుకొంటున్నాం. వచ్చె ఎన్నికల్లో పార్టీ గెలిస్తే చేపట్టే పనుల ఎజెండాను ప్రజలకు వివరిస్తున్నాం.



యాత్రలో ఇంటి తలుపుకు యాత్ర స్టిక్కర్ అతికిస్తున్న మధుసూధన్‌రెడ్డి

## 24 గంటల కరెంట్ అమలెక్కడ?



అవగాహన పత్రాలను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఉచితంగా 24 గంటల పాటు విద్యుత్‌ను అందించి వ్యవసాయానికి అండగా నిలుస్తానని చెప్పిన ప్రభుత్వ మాటలు ఆచరణలో ఎక్కడ అమలు కావడం లేదని కాంగ్రెస్ కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటిలో హైదరాబాద్ చౌరస్తా వద్దనున్న పెద్ద మార్కెట్ యార్డ్‌లో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు గడస్తున్న రైతు పడే బాధ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతులకు 24 గంటలు కరెంట్ అని చెప్పి 12 గంటల కరెంట్ కూడా ఇవ్వకపోవడంతో రైతులు సాగు చేసిన వరి పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని తెలిపారు. రైతులుసాగు చేసిన పంటలకు గిట్టుబాటుధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రాజు అయితారని ధీమా వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్‌లోని రైతులు, సన్న, చిన్నకారు వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమ అవగాహన పత్రాలను అందించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్‌రెడ్డి,మల్లెపల్లి జగన్,శేఖర్,గోపాల్,సైదులుయాదవ్, షాకేర్, శంకర్ నాయక్, దాస్యనాయక్, శ్రీను, జంగయ్యగౌడ్, ఇస్మాయిల్, ఆమెన్, మహేష్, విజయ్, భువన్, అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సేవాలాల్ ఇరుముడి పూజలు



ఇరుముడి కార్యక్రమంలో మహారాజ్ స్వామి మాలాధారులు

**వెల్దండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ స్వామి మాలలు ధరించి 21 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మంగళవారం స్వాములు ఇరుముడి పూజ కార్యక్రమాన్ని నగరగడ్డ తాండలో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ దశరథ్‌నాయక్‌తో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గంలో నడుచుకుంటూ అధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలని, దేవాలయాభివృద్ధికై నూతన సీసీ రహదారి ఏర్పాటు చేశామని తెలిపారు. మాలలు ధరించిన స్వాములు ఇరుముడి కార్యక్రమానికి బళ్లారిలోని సేవాఘడ్‌కు బయలుదేరారు. కార్యక్రమంలో లాలునాయక్, వైశ్యనాయక్, లక్ష్మన్‌నాయక్,సుమన్, లోకిలాల్, నరేష్,వినోద్‌కుమార్, బిక్కునాయక్,చంద్రు, శంకర్, బద్రు, గోపాల్, రాంజీతో పాటు తదితరులు ఉన్నారు.

## అగ్నిపథ్‌కు ఎంపికైన అల్లంతోట బావి యువకుడు



అగ్నిపథ్‌కు ఎంపికైన దినేష్

**వెల్దండ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అల్లంతోట బావి తాండకు చెందిన యువకుడు ఇస్లావత్ దినేష్ అగ్నిపథ్‌కు ఎంపిక య్యాడు. ప్రస్తుతం దినేష్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం హైదరాబాద్‌లో చదువుతున్నాడు. దేశ సేవకై తాండకు చెందిన దినేష్ ఎంపిక కావడంతో తాండ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయస్సులోనే అగ్నిపథ్‌కు ఎంపికకావడం ఆదర్శమని, యువకులు దినేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## నల్లపోతుల సవారమ్మ మృతిపట్ల నివాళి అర్పించిన మాజీ మంత్రి జూపల్లి



**వీపనగండ్ల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన నల్లపోతుల సవారమ్మ వృదాప్య కారణంతో సోమవారం మృతి చెందారు. మండల నాయకుల ద్వారా విసయం తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం వారి నివాసానికి వెళ్లి సవారమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రామంలో ఎంతో కాలంగా గర్భిణీ మహిళలకు కాన్పులు చేయడంలో సవరమ్మ సేవలు మరువలేనివని ఆమె మృతి ఎంతో బాధాకరమని గ్రామస్తులు తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి జూపల్లి మనోధైర్యం చెప్పారు. గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ పుట్ట గంగిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బసవరాజ్ గౌడ్, ఎం.గోపి, బోయ మహేష్, బోయ కృష్ణ, కురువ సాయి, పల్ల నరేందర్ రెడ్డి, కానూరు రామచంద్రా రెడ్డి, కృష్ణ యాదవ్, బీమపల్లి యాదవ్ తదితరులు ఉన్నారు.

## నేడు ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

**వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్‌లో నేడు వాహనాలకు వేలం నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు రూ.5వేల డిపాజిట్ చేసి వాహనాల వేలంలో పాల్గొనగలరని ఎక్సైజ్ సీఐ ఎజసుభాష్ చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం ఎక్సైజ్ సూపరింటెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలి

**● విద్యార్థులకు నాణ్యవంతమైన భోజనం అందించాలి: మండల ప్రత్యేక అధికారి కొండలరావు**

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిరుమలాయపల్లి, కమలుద్దీన్‌పూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేస్తున్న పనులను మంగళవారం మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై డిఎం కొండల్‌రావు పరిశీలించారు. మన ఊరు మన బడి పథకంలో భాగంగా చేస్తున్న పనులు వేగవంతంగా గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలో సుందరీకణలో భాగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. నర్సరీలలో మొక్కలను పరిశీలించి బెడ్లలో మొక్కల ఎదుగుదల భారీగా ఉండే విధంగా చూడాలని అన్నారు. రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో పాటు భోజనం చేశారు. స్టాక్ పరిశీలించి స్టోర్ రూమ్ లో దుర్వాసన రావడానికి గమనించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందించే భోజనంలో అన్నం మొత్తగా ఉండడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. బియ్యం సరిగ్గా సరఫరా చేయకుంటే తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తేనే ఆరోగ్యంగా చదువుకుంటారని అన్నారు. పౌష్టికాహారం లభించకపోతే విద్యార్థులకు నీరసం వస్తుందని అన్నారు.



మన ఊరు మనబడి పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ వెంకటరణ అధ్యక్షతన మంగళవారం ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యవంతమైన మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో నివసించే ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేశారు.డా.ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామంలో ఉండే గర్భిణీ స్త్రీలు, వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడే వృద్దులకు అవసరమైన వైద్య సేవలుఅందిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ ఆసుప్రతిలో నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నమని ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు వివరించారు. డా.సహీరా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఆహారం, ప్రసూతి సమయం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సవివరంగా తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులకంటే మెరుగైన సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయి అని అన్నారు. ప్రతి ఒక్కరు శరీరానికి సరైన వ్యాయామం చేస్తూ మంచి పోషక పదార్థాలు ఉన్న ఆహారం తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది నర్సింలు, స్టాఫ్ నర్సులు ఆశ వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు పండ్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వెంకటరమణ

## సరైన ఆర్థిక వ్యవహారాలే మోసపోకుండా కాపాడుతాయి

**- లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌన్సిల్ కిశోర్ పాండే**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** సరైన ఆర్థిక వ్యవహారాలే మిమ్మల్ని మోసపోకుండా కాపాడుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే అన్నారు. మంగళవారం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పైనాన్షియల్ లెటరసీ వారోత్సవాల్లో భాగంగా నాగర్‌కర్నూల్ ట్యాంక్ బండ్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 13 నుంచి 17వరకు లిటరసీ క్యాంపులు నిర్వహించి సైబర్ నేరాలు, యాప్‌ల ద్వారా రుణాల జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మంచి ఆర్థిక అలవాటు మమ్మల్ని కాపాడుతుందన్నారు.డిజిటల్ లావాదేవీలతో ప్రజలుజాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలు ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు, డిజిటల్ లావాదేవీలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ బీమెన్స్ రావు, జిల్లా క్రీడలు మరియు యువజనల శాఖ అధికారి నటరాజ్, డీఆర్‌డీఏ డీపీఎం అరుణ్, చీఫ్ మేనేజర్ ఎస్‌బీఐ రమేష్ కుమార్,లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజేష్, ఆయా బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**అమరచింత,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పుట్టిన గడ్డకు వన్నె తెచ్చే విధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులను కోరారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో బాలికల పాఠశాల 10వ తరగతి విద్యార్థినిలకు 30రోజుల పాటు అల్పాహారం ఏర్పాటు చేశారు. బాలికల పాఠశాలలో 30 మంది విద్యార్థినిలకు ఉదయం స్పెషల్ తరగతులు ఉండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని స్థానికకాంగ్రెస్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా విద్యార్థినిల సమస్యను పరిష్కరించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని నావంతు సహకారం చేస్తానని ఆయన విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసిన సందర్భంగా పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్,మాజీ ఎంపిటీసీ మహంకాళి విష్ణు, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు జీ.ఎం.విష్ణువర్ధన్ యాదవ్, తౌఫిక్, మున్నాన్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

## పట్టణంలో పలు అభివృద్ధి పనుల పరిశీలన

**కల్వకుర్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని ఇందింనగర్, హరిజనవాడతో పాటు వివిధ వార్డుల్లో చేపడుతున్న సీసీ డ్రైన్లు మరియు సీసీ రోడ్లు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. అలాగే వడ్డెర బస్తీ ప్రజలు ఇచ్చిన ధరఖాస్తుల దృష్ట్యా వడ్డెర కాలనీల్లో సమస్యలను కాలనీ ప్రజలను అడిగి తెలుసుకున్నామన్నారు. సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్లతో మాట్లాడుతూ నాణ్యత లోపం లేకుండా పనులు చేయాలని, ఎప్పటకప్పుడు పర్యవేక్షణ ఉంచాలని మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అలాగే పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలునాయక్, సైదులుగౌడ్, గోరటి శ్రీనివాసులు, బోజిరెడ్డి, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ఏఈ శివకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ శివ, కనుక సత్యనారాయణ, శేఖర్‌గౌడ్, సాయిగౌడ్, జంగయ్య, శ్రీరామ్, రాజు, ఆనంద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



పలు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## వీర జవాన్లకు ఘన నివాళి



వీర జవానులకు నివాళి అర్పిస్తున్న యువకులు

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీర జవాన్లకు మంగళవారం ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దాసర్థ భూమయ్య పాల్గొని మాట్లాడుతూ మరువలేని నీ త్యాగం ఓ సైనికుడా..నీ కివే మా ఘన నివాళి ఓ అమరుడా అంటూ సైనికులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. జమ్మూ కాశ్మీర్ లో 40మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్లువీరమరణం పొందిన సంఘటనను గుర్తు చేసుకున్నారు.అత్యంత ఘోరమైన ఉగ్రదాడుల్లో పుల్వామా దాడి ఒకటి అని పేర్కొన్నారు. ఫిబ్రవరి 14, 2019న పుల్వామా జిల్లాలో జైషే ఆత్మాహుతి బాంబర్ 100కిలోలకు పైగా పేలుడు పదార్థాలతో వెళ్తున్న వాహనాన్ని పుల్వామా జిల్లాలో డీ కొట్టడంతో పుల్వామా దాడి జరిగిందని తెలిపారు. ఈ దాడిలో పలువురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారని గుర్తు చేశారు. దాడికి ప్రతిదాడిగా బారత సైన్యం ఫిబ్రవరి 26, 2019న పాకిస్థాన్ ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో మునగాలబాబు, బుర్రబాలస్వామిగౌడ్, నారాయణ పాల్గొన్నారు.

**కల్వకుర్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద పుల్వామా దాడిలో వీరమరణం పొందిన భారత జవాన్లకు కల్వకుర్తి బీజేవైఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. బీజేవైఎం మండల అధ్యక్షులు పరుశరాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు మొగిలి దుర్గప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్ము కాశ్మీంలోని సీఆర్పీఎఫ్ భారత జవాన్లు ఒక చోట నుంచి మరోక చోటుకు వెళ్తుండగా ఉగ్రవాదులు రెచ్చిపోయి 300 కిలోల పేలుడు పదార్థాలతో సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రయాణీస్తున్న బస్సుపై దాడి చేసి 40 మంది వీరజవాన్ల మృతికి కారణమయ్యారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి బీజేపీ, బీజేవైఎం నాయకులు బోడ నరసింహ, సురేందర్‌గౌడ్; పెద్దారి పర్వతాలు, రవిగౌడ్,నరేష్‌గౌడ్,బాబి,గిరిధర్‌రెడ్డి,దయాకర్, వినయ్, నవీన్,శేఖర్,శివశంకర్, శ్రీశైలంగౌడ్, అంజి, అశోక్ తదితరులు ఉన్నారు.



## యువ శక్తి ఫౌండేషన్ సభ్యులను అభినందించిన ఎస్సై శ్రీహరి





ఎస్సై శ్రీహరిని సన్మానిస్తున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండలానికి కొత్తగా వచ్చిన ఎస్సై శ్రీహి ని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. యువశక్తి ఫౌండేషన్ చేసిన పనులను తెలుసుకొని ఎస్సై శ్రీహరి చేస్తున్న సేవలను కొనియాడారు. అతి తక్కువ కాలంలో కొన్ని వేల మందికి రక్తదానాలు చేయడం ఆనందదాయకమని అన్నారు. అనాథ పిల్లలకు ఆడపిల్లలకు చదువు విషయంలో సహాయం చేసి వారి ఉన్నతికి కృషి చేయడం హర్షనీయమని అన్నారు. మంచి పనులకు పోలీస్ డిపార్టమెంట్ సహాయం ఫౌండేషన్ కి ఎల్లప్పుడు ఉంటాయని ఎస్సై శ్రీహరి తెలిపారు. సమాజంలో ఇలాంటి యువత పాత్ర చాలా అవసరమని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఫౌండేషన్ సభ్యులుగణేష్,శివరామకృష్ణ, బాలకృష్ణ, శివకృష్ణ, జనార్దన్ పాల్గొన్నారు.

## 16 నుండి దేవరకద్ర మండలంలో కాంగ్రెస్ జోడో యాత్ర:టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి



**దేవరకద్ర,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఈ నెల 16న ఏఐసిసి ఆదేశానుసారం కాంగ్రేస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్రను ప్రారంభిస్తున్నట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ తెలిపారు. దేవరకద్రలో మంగళవారం ఆయన విలేకరులకు ఈ విషయాన్ని తెలిపారు. మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆ రోజు ఉదయం 7లకు ప్రత్యేక పూజల అనంతరం యాత్రకు శ్రీకారం చుడుతామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కుర్వరాందాసు అధ్వర్యంలో చేపట్టే ఈ యాత్రలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డిలతో పాటు నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు హాజరవుతారన్నారు. ఈ యాత్రలో ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో నాయకులు పాల్గొని ప్రసంగించడంతో పాటు వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్గీ అధికారంలోకి వస్తే చేసే పనులను ప్రకటిస్తామన్నారు. పార్టీ హామీలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ప్రధానంగా ధరణి,గ్యాస్ సిలిండర్,పెట్రోల్,డిజిల్ పోడుభూముల క్రమబద్ధీకరణ,రుణమాఫీ విషయాలను ప్రజలతో చర్చిస్తామన్నారు.ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగితెలుసుకొంటామని ప్రదీప్‌గౌడ్ తెలిపారు. కావున ఆ యాత్రకు మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అనుబంధసంఘాల నాయకులు,యూత్ నాయకులుఅధికసంఖ్యలోహాజరుకావాలని ఆయన కోరారు.

## హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేద్దాం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు, రిటర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీసంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న 70వేల మంది అంగన్‌వాడీలకు పెన్షన్ సౌకర్యం,రిటర్మెంట్ బెనిఫిట్స్, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పెర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీలు చలో హైదరాబాద్ ఇందిర పార్క్ దగ్గర మహాధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. 2018లో కేంద్రం పెంచిన 1500ల వేతనాన్ని ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదు, టీచర్లతో సమానంగా అంగన్‌వాడీ టీచర్లకు వేతనం, పెన్షన్,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రభుత్వ పాఠశాలలకు ఇచ్చే విధంగా వేసవి సెలవులు కూడా అంగన్‌వాడీ సెంటర్లకుఇవ్వాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం మార్చి 1,2,3 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు నిర్వహించే సమ్మెకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో అంగన్‌వాడీలు అంజనమ్మ, యాదమ్మ, లక్ష్మి, సువర్చల, అనురాధ, అలివేల, కృష్ణవేణి, భాగ్యమ్మ, యాదమ్మ తదితరులు ఉన్నారు.



## రైతులకు రూ.1లక్ష రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలి



రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తి వ్యవసాయ మార్కెట్‌లో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైతులకు రూ.5కే భోజనం ఏర్పాట్లు చేయిస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయమని జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.90వేల రుణమాఫీ కాకుండా రూ.1లక్షఅసలు వడ్డీతో సహారుణమాఫీ చేయించి రైతులను ఆదుకోవాలని అన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్‌లో రైతులు తెచ్చిన పంటను కొనుగోలు చేసిన వ్యాపారస్తులు కొందరు రైతులకు తక్‌పట్ట ఇవ్వాలని తెల్ల పేపర్ పై రాసిస్తూ వారికి ఇష్టాం వచ్చిన విధంగా కమీషన్‌లు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆవిధంగా కాకుండా బోర్డుపై క్లియర్‌గా నూటికి ఎంత కమీషన్, హమాలీ చార్జీ ఎంత, చాటకూలీ ఎంత అనేదాన్ని బోర్డుపై రాయాలని రైతు సంఘం సభ్యులని కమిటీలో స్థానం కల్పించాలని ఆయన కోరారు.మంత్రి మాత్రం వనపర్తి వ్యవసాయ మార్కెట్ ఇంటర్నేషనల్ మార్కెట్ గా చేయాలనే ఆలోచన ఉన్న మార్కెట్ లో మాత్రం చాలా వరకు జీరో బిజినెస్ జరుగుతున్నందున స్పందించి దానికి ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

## నేటి నుండి సీఎం కేసీఆర్ టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




నూతన గ్రౌండ్ లో క్రికెట్ ఆర్గనైజింగ్ సభ్యులు

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా నేటి నుండి ఈనెల 20వరకు సీఎం కేసీఆర్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా తయారు చేసిన ఎంబి వనపర్తి గ్రౌండ్ విద్యుత్ సబ్ స్టేషన్ వెనకాల మిషన్ కంపౌండ్ లో టోర్నమెంట్ ప్రారంభమవుతుందని ఆర్గనైజింగ్ టీం మాధవరావు సునీల్ వాల్మీకి అండ్ మిత్ర బృందం తెలిపారు. ఆసక్తిగల యువకులు కేసీఆర్ కప్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్‌నిసంప్రదించి టోర్నమెంట్‌లో పాల్గొనాలని కోరారు. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సునీల్ వాల్మీకి మిత్రబృందం 9032230999, 8897389261లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి, ఆర్గనైజింగ్‌సభ్యులు శ్రావణ్,భాను,చాంద్‌పాష, నరేందర్,గోపి,రాకేష్. జ్యోతి రెడ్డియాదగిరి, ప్రశాంత్.వంశీ,జాషువా,అరుణ్,ఉదయ్, ప్రణీత్ పాల్గొన్నారు

## ఈదమ్మ తల్లిని దర్శించుకున్న డా.కేతూరి వెంకటేష్



**వీపనగండ్ల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గం వీపనగండ్ల మండలం తూంకుంట గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ ఈదమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మ వారిని డా.కేతూరి వెంకటేష్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఈదమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలను, నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని, అందరికి ఆరోగ్యం సుఖశాం తులతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారని ఆయన తెలిపారు.

## దళితుల స్మశాన వాటికను కబ్జా చేశారు



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మొలచింతలపల్లి గ్రామస్తులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో దళితుల స్మశాణ వాటికను ఒక రైతు కబ్జా చేశారని మొలచింతలపల్లి గ్రామ దళితులు కొల్లాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆర్డీఓ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా చేశారు. దళితుల స్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని దళితులు కొల్లాపూర్ ఆర్డీఓ హన్మంత్‌నాయక్, కొల్లాపూర్ మండల తహసీల్దార్ రమేష్‌నాయక్‌లకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ హన్మంత్‌నాయక్ మాట్లాడుతూ మొలచింతలపల్లిలోని దళితుల స్మశాన వాటికకు మూడుఎకరాల16 గుంటల భూమిని ప్రభుత్వం ఇచ్చిందని, దాన్ని కొందరు కబ్జా చేశారని, దళితులు తమ దృష్టికి ఫిర్యాదు చేశారని అయన అన్నారు. తహసీల్దార్ మొలచింతలపల్లి గ్రామం వెళ్లి విచారణ చేపట్టాలని ఆదేశిస్తున్నట్లు ఆర్డీఓ హన్మంత్‌నాయక్ తెలియజేశారు.

## పేదల జీవితాల్లో కంటి వెలుగు



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామంలో మంగళవారం వైద్య సిబ్బందితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని యెన్నం భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగులో పరీక్షలు నిర్వహించుకున్న వారికి అవసరమైన వారికి ఉచితంగా అద్దాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ నిరంజన్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు జంగయ్య, ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు శేఖర్, గ్రామస్తులు నాగయ్య తదితరులు ఉన్నారు.

## వ్యాయామం ఆరోగ్యానికి చాలా మంచిది

**వీపనగండ్ల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** హెల్త్ మేళాలో భాగంగా వీపనగండ్ల పీహెచ్‌సీ పరిధిలో సైక్లోతాన్ చేయడం జరిగింది. వ్యాయామం వల్ల జరిగే లాభాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలోడా.వంశీకృష్ణ, డా.రాజశేఖర్, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



# నోడల్ అధికారుల నియామకం పూర్తి చేయాలి

● జిహెచ్‌ఎంసి కమిషనర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.ఎస్. లోకేష్‌కుమార్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా జిల్లా స్థాయిలో నోడల్ అధి కారుల నియామకం పూర్తి చేయాలని జిహెచ్‌ఎంసి కమిషనర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.ఎస్. లోకేష్‌కుమార్ అన్నారు.మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాలకలెక్టర్లతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తుది పోలింగ్ కేంద్రాల ఖరారు, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పేపర్లు,ఎన్నికలసామాగ్రి,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. అలాగే నోడల్ అధికారుల నియామకంపై మాట్లాడుతూ బ్యాలెట్ పేపర్, కోవిడ్ నిబంధనలను పాటించడం,



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్

వెబ్ కాస్టింగ్,ఎన్నికల సిబ్బందికి శిక్షణ,ఎంసిసి,లాఅండ్ ఆర్డర్, మీడియా, పోస్టల్ బ్యాలెట్, ట్రాన్స్ పోర్టు నోడల్ అధికారుల నియామకాన్ని తక్షణమే చేపట్టాలని, ప్రతిరోజు ఎంసిసిపై నివేదికలు పం పాలని, ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలన్ని వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై జిల్లాలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఎంసిసి నోడల్ అధికారిని నియమించామని, తక్కిన నోడల్ అధికారులను వెంటనే నియమిస్తామని,పోలింగ్ కేంద్రాల తుది జాబితాను పంపిస్తామని తెలిపారు. ఆర్డీఓ అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ అచల ప్రసన్న, డిటి జాఫర్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ఘనంగా దామోదర సంజీవయ్య 102వ జయంతి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సమతావాది మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదరంసంజీవయ్య 102వ జయంతి ప్రోగ్రాం టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ దళిత వర్గాల ఆశాజ్యోతి సమతావాది సంజీవయ్య 20వ శతాబ్ది తెలుగు ప్రజల మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య నిరాడంబరుడు స్నేహశీలి దేశభక్తుడు బహుజనుల పక్షపాతి ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నిజాయితీకి మారుపేరు నిలిచిన గొప్ప నాయకుడిగా మన్ననలు పొందారు. జాషువా కావ్యకంఠ ప్రస్ఫుటంగా దామోదరం సంజీవయ్య జీవన చిత్రాన్ని అందంగా ఆవిష్కరించబడినది 38 సంవత్సరాల వయసులోనే ముఖ్యమంత్రిగా దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా దేశంలోని చిన్న వయసులో ముఖ్యమంత్రిగా మన్ననలను అందుకున్నాడు. ఎస్సీ, ఎస్టీ బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల సౌకర్యం అమలు పరిచింది. దామోదర సంజీవయ్య మద్రాసు రాష్ట్రంలో మంత్రి గానూ ఆంధ్ర రాష్ట్రంలో మంత్రి గాను, ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి గాను, ముఖ్యమంత్రిగానే కేంద్రంలో నెహ్రూ ఇందిరా గాంధీ మంత్రి గాను అదే విధంగా ఆలిండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన మహోన్నత వ్యక్తి దళిత వర్గాల ఆశాజ్యోతి భారతదేశ ప్రజలకు ప్రదాత నీతికి నిజాయితీకి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నేటి తరానికి స్ఫూర్తి దాత రాజకీయ నాయకులకు దర్శనికుడు దామోదర సంజీవయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహ శర్మ, కళాకారుడు నందిమల్ల డప్పు నాగరాజు, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యాక్షులు గద్వాల కృష్ణ, డీఎస్సీ నాయకులు



దామోదర సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

సులిగిరి వెంకటస్వామి, బీజేపీ నాయకుడు బోసుపల్లి ప్రతాప్. బీజేపీ నాయకుడు దాసరి ప్రవీణ్, బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు, రఘు నాయుడు, ఐక్య వాల్మీకి సంఘం పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మానాన్నలు దేవుళ్లతో సమానం

**గండీడ్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** అమ్మానాన్నలు దేవుళ్లతో సమానం, జన్మనిచ్చి ఇంతటి వారిన చేసిన తల్లిదండ్రులకు ఏమిచ్చినా రుణం తీర్చు కోగలం, సమసనత భూమికంటే బరువైనద తల్లి... ఆకాశం కన్నా ఉన్నతుడు తండ్రి, సత్యం తల్లి, జ్ఞానం తండ్రి ఒక్కసారి తల్లిదండ్రులకు నమస్కరిస్తే గోవును దానం చేసిన ఫలం దక్కుతుంది. అలాంటి తల్లిదండ్రులకు సేవ చేస్తే ఆరుసార్లు భూప్రదక్షిణ చేసిన, వందసార్లు సముద్ర స్నానం చేసిన, వెయ్యిసార్లు కాశీయాత్ర చేసిన ఫలములు దక్కుతాయి. మండలంలో మంగళవారం ఎంపియుపిఎస్ రుసుంపల్లి పాఠశాలలో అమ్మనాన్నల పాదపూజ కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో రామలింగం స్వామీజీ సమక్షంలో పండుగలా నిర్వహించుకోవడం జరిగింది. విలువలు పతనమవుతున్న నేటి ఆధునిక సమాజంలో విలువల సంరక్షణ ధ్యేయంగా నేడు ఎంపియుపిఎస్ రుసుంపల్లి పాఠశాలలో విద్యార్థుల చేత వారి వారి అమ్మానాన్నలకు పాదపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తద్వారా విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల ప్రేమ, అనుబంధం, గౌరవం, భక్తిభావం నెలకొల్పవచ్చునని, సమాజం బాగుపడాలంటే ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని,భారతదేశ ఔన్నత్యం,మన సంస్కృతి సాంప్రదాయాలలోనే దాగి ఉందని, మనం నేటి విద్యార్థులకు ఈ సామాజిక విలువలను నేర్పనట్లయితే, రేపటి భారతదేశం ఒక సాంస్కృతిక వారసత్వ పరంపరను ముందుకు తీసుకువెళుతుందన అందుకు విద్యార్థులలో పాఠశాల స్థాయినుంచే విద్యాబుద్దులతోపాటు మన సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చినట్లయితే విద్యార్థులలో ఉన్నత వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని, రుసుంపల్లి పాఠశాల విద్యార్థులు రేపటి భావి



పాదపూజ నిర్వహిస్తున్న విద్యార్థులు

సమాజ నిర్మాణంలో కీలక పాత్ర వహించాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెఎం చంద్రకాంత్ వివరించారు.కార్యక్రమంలోరామలింగం స్వామీజీ, పవన్ స్వామీజీ, రమేష్ స్వామీజీ, కె. శిరీష, గ్రామ సర్పంచ్ బి. వెంకటయ్య, ఎస్‌ఎంసి చైర్మన్ ఆశన్న, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, అసద్, గోపాల్, లాలయ్య, నర్సింహారెడ్డి, ఎ. కుర్మయ్య, బి. కుర్మయ్య, అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనుల పరిశీలన



విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి

**పాన్‌గల్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కేతెపల్లి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న మిగిలిన పనులను మండల ప్రత్యేక అధికారి సురేష్ సందర్శించారు. మంగళవారం భగత్ సింగ్ నగర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపిక కాగా జరుగుతున్న పనులను స్థానిక అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చేపట్టి పనులు నాణ్యవంతంగా ఉండాలని సంబందిత అధి గుత్తేదారులను ఆదేశించారు. అలాగే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులను సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఏఈ సత్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కోసం విరాళాలు

**కొత్తకోట,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రం సమీపంలోని ఛత్రపతి శివాజీ ఛత్రపతి విగ్రహ ప్రతిష్టకై మంగళవారం పలువురు విరాళాలు అందజేశారు. సింగిల్‌విండో డైరెక్టర్ ముంత సహన సురేష్ రూ.25వేలు, సింగిల్ విండో డైరెక్టర్ చాపల భాస్కర్ రూ.10,116ల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. రాష్ట్రంలోనే అతి పెద్ద విగ్రహాన్ని నిర్మించబోతున్నామని దాతలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రహ్లద్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి ఘన సత్కారం



ఉపాధ్యాయుడు మురళి కృష్ణ ను సన్మానిస్తున్న దృశ్యం

**కొత్తకోట,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ఇటీవలె కేరళ రాష్ట్రంలోని త్రిశురనందు దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనలో వనపర్తి జిల్లా తరుపున కొత్తకోట మండలం రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అత్యుత్తమ ప్రదర్శనకు ఎంపికై బహుమతి అందుకున్నారు. మంగళవారం మండల ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, మురళి కృష్ణ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మురళికృష్ణ వెదురు బొమ్మల ఆటల ద్వారా భౌతికశాస్త్రం బోధన అను అంశం పై ఉత్తమ ప్రదర్శనతో ఎంపికయ్యారు. జిల్లాకు, మండలానికి గర్వకారణమని అన్నారు.సన్మానించిన వారిలో జయమ్మ, రవీందర్ గౌడ్, సురేష్, ఈశ్వరయ్య, నాగన్న గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

**వెల్దండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామంలో శక్తికేంద్ర కర్నార్స్‌సమావేశాన్ని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సుకన్య సమృద్ధి యోజన, అయిష్మాన్ భారత్, ప్రమాద భీమా లాంటి మరెన్నో పథకాలను ప్రజలకు వివరించాలని, కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి,దువ్వాసిరామస్వామి, శ్రీనివాసాచారి, జూలూరి బాలస్వామి, మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



సమావేశానికి హాజరైన బీజేపీ నాయకులు

### ఉపాధ్యాయుల సమస్యలపై

# రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోరాటం

**ఇటిక్యాల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంపై పోరాడేం దుకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పని చేస్తుందని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న గారి మాణిక్‌రెడ్డికి వేసి గెలిపించాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి బాధ్యులు సైదులు ఉపా ధ్యాయులను కోరారు. మంగళవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బాధ్యులతో కలిసి మండల పరిధిలోని కొండేరు, మునగాల, ఇటిక్యాల, చాగాపురం, సాతర్ల, వావిలాల, వేముల, కోదండపురం గ్రామా లలోని పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అభ్యర్థి పాపన్న గారి మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల పక్షాన నిలబడే అభ్యర్థిని గెలిపించుకుంటే శాసనమండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఉపాధ్యాయుల సమస్యలపై ఐక్య ఉపాధ్యాయ ప్రదేశం సాధిస్తుందని మొదటి ప్రాధాన్యత ఓటును పాపన్నగారి మాణిక్‌రెడ్డిని బలపర్చాలని ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా, మండల బాధ్యులు తిప్పన్న, డి. రమేష్, తిమ్మప్ప, ప్రసాద్, సుధాకర్, రాజశేఖర్, మద్దిలేటి, తిలక్, మాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

## తెలంగాణ గిరిజన నూతన కార్యవర్గం ఎన్నిక



తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్



ప్రధాన కార్యదర్శి బాల్యనాయక్

**పాన్‌గల్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా జరిగిన గిరిజన సంఘం జిల్లా మహాసభలు నేటితో ముగిసాయి. ఈ మహాసభలో తెలంగాణ గిరిజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ గిరిజన సంఘం నూతన కార్యవర్గం 15మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా వి.రవి నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఎం.బాల్య నాయక్, పాన్‌గల్ మండలం తెల్లరాళ్లప్లి ఉపాధ్యక్షులు ఎం.మాతృనాయక్, కదిరెపాడు ఉపాధ్యక్షుడు సోమ్లా నాయక్, తెల్లరాళ్లపల్లి తాండ సహాయ కార్యదర్శి హరి శంకర్, శంకర్, రేవల్లి మండలం సహాయ కార్యదర్శి చిట్టెమ్మ, తెల్లరాళ్లపల్లి, కేశంపేట కొత్తతాండ గోవిందు నాయక్, వీపనగండ్ల, వల్లభాపురం తాండ కమిటీ సభ్యులు రాధి, వనపర్తి అర్జున్, వనపర్తి హనుమంతు నాయక్. చిట్యాల తాండ వెంకట్, చంద్రు నాయక్, తాండ సమా దేవుడు, శాఖాపూర్, పాన్‌గల్ ఎన్.రవినాయక్, నరసింహ, చిన్నంబావి మండలం బెక్కెం తాండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బాల్య నాయక్ లను రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్ సత్కరించి సన్మానం చేశారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు

**కొత్తకోట,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్న అబ్దుల్లా సోమవారం రాత్రి ఎంపీపీ గుంత మౌనిక, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ లో చేరారు. రాష్ట్రంలో కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు మరో 20మంది మైనార్టీ లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, మన్యంకొండ, బాలయ్య, మంద కృష్ణ కుమార్, చింటు, వెంకటేష్, మల్లేష్, అంజి, అబ్దుల్లా, కరీం, మౌలాలిచ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీపీ గుంత మౌనిక